VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న
'విభారె' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు
మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com
# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 21-04-2023 సంపుటి : 04 సంచిక : 204 పేజీలు : 4 వెల : రూ 3-00

## ఇక మరింత పటిష్టంగా అంగన్‌వాడీలు



### వసతుల కల్పనకు పెద్దపీట
### ప్రాధాన్యతా క్రమంలో పనుల పూర్తి
### నాడు-నేడు కింద సిఎం జగన్ సమీక్ష



అమరావతి,ఏప్రిల్20 : రాష్ట్రంలోని అంగన్‌వాడీలలో కనీస వసతులు కల్పించాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతి అంగన్‌వాడీలో చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు తయారుచేసి.. తనకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించే పరికరా లను కూడా అంగన్‌వాడీల్లో ఉంచుకో వాలని సూచించారు. నాడు - నేడు పనులపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గురువారం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహిం చారు. ఫౌండేషన్ స్కూళ్లలో భాగంగా మారిన 10 వేలకు పైగా అంగన్ వాడీల్లో పనులపై సీఎంకు అధికా రులు వివరించారు. 45వేల అంగన్ వాడీలలో కూడా ప్రాధాన్యతా క్రమం లో పనులు చేసుకుంటూ ముందు కెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. అంగన్‌వాడీ సెంటర్లలో ఏయే సదుపాయాలు ఉన్నాయి? కల్పిం చాల్సినవి ఏంటన్న దానిపై గ్రామ సచివాలయాల ద్వారా సమాచారం తెప్పించుకోవాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు, ఫర్నిచర్, టాయిలెట్లు ఇలాం టి సౌకర్యాలపై సమాచారం తెప్పిం చుకోవాలని ఆదేశించారు. గ్రోత్ మానిటరింగ్ ఎక్విప్‌మెంట్‌ను వెంట నేఏర్పాటుచేయాలనిఆదేశి ంచా రు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులను వెం టనే భర్తీ చేయాలని.. మహిళా శిశుసంక్షేమశాఖలో ఉన్న ఖాళీలను కూడా భర్తీచేయాలని ఆదేశాలు జారీ చేశారు. సంపూర్ణ పోషణ కింద పం పిణీ ప్రక్రియకు సమర్థవంతమైన ఎస్‌ఓపీ రూపొం దించాలని తెలి పారు. పెన్షన్లు ఎంత పకడ్బందీగా పంపిణీ చేస్తున్నామో.. సంపూర్ణ పో షణ పంపిణీ కూడా అంతే సమర్థవంతంగా చేయాలని చెప్పారు. అంగన్‌వాడీల్లో సూపర్ వైజర్లపైన కూడా పర్యవేక్షణ పకడ్బ ందీగా ఉండాలని అధికారులను సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆదేశిం చారు. సంపూ ర్ణపోషణ కింద పంపి ణీ ప్రక్రియకు సంబంధించి సమర్థ వంతమైన ఎస్ ఓపీ రూపొందిం చాలన్న సీఎం. పెన్షన్లు ఎంత పకడ్బందీగా పంపిణీ చేస్తున్నామో.. సంపూర్ణ పోషణ పంపిణీ కూడా అంతే సమర్థ వం తంగా చేయాల న్నారు. క్రమం తప్పకుండా అంగన్ వాడీలపై పర్య వేక్షణ జరగాలన్న సీఎం.? ఎప్పటి కప్పుడు అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలిస్తూ.. అక్కడి పరిస్థితులను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవా లన్నారు. అంగన్ వాడీల్లో సూపర్ వైజ ర్లపైన కూడా పర్యవేక్షణ పకడ్బం దీగా ఉండాలన్న సీఎం. ఈ సమావే శంలో మహిళా భివృద్ధి, శిశు సంక్షే మశాఖమంత్రికెవిఉషాశ్రీచరణ్, మహిళాభివృద్ధి,శిశుసంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవి చంద్ర, ఆర్థికశాఖ కార్యదర్శి కే వీ వీ సత్యనా రాయణ, పాఠశాల విద్యా శాఖ కమి షనర్ కాటమనేని భాస్కర్, ఏపీ స్టేట్ సివిల్ సెప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ అండ్ ఎండీ వీరపా ండియన్, ఏపీ డెయిరీ డెవలప్‌మె ంట్ కోపరే టివ్ ఫెడరేషన్ ఎండీ అహమ్మద్ బా బు, మహిళాభివృద్ధి, శిశు సంక్షే మశాఖ డైరెక్టర్ ఎం విజ య సునీత ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి బుద్ధుడిని అందించిన ఘనత

### శాంతి సందేశం మన విధానం : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్20 : ప్రపంచానికి భారతదేశం యుద్ధాన్ని అందించలేదని, బుద్ధుడిని అదించిందని తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ. శాంతిసందేశం ఇచ్చిన గొప్పదేశం భారత్ అన్నారు. గౌతమ బుద్ధుని గొప్ప బోధనలు శతాబ్దాలుగా లెక్కలేనన్ని మంది ప్రజలను ప్రభావితం చేశాయని అన్నారు. ఢిల్లీలోని గ్లోబల్ బౌద్ధ సదస్సులో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ప్రపంచం నేడు యుద్ధం, అశాంతితో బాధపడు తోందన్న మోడీ.. అయితే శతాబ్దాల క్రితం బుద్ధుడు దీనికి పరిష్కారం చెప్పాడని అన్నారు. బుద్ధుని మార్గమే భవిష్యత్తు , స్థిరత్వానికి మార్గమని ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడించారు. బుద్ధ బోధనల నుండి ప్రేరణ పొందిన భారతదేశం ప్రపంచ సంక్షేమం కోసం కొత్త కార్యక్రమాలను తీసుకుంటోందని చెప్పారు. ప్రజలు, దేశాలు తమ ప్రయోజనాలతో పాటు ప్రపంచ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని మోడీ వెల్లడించారు.అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య సహకారంతో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 20 , 21 తేదీల్లో గ్లోబల్ బౌద్ధ సదస్సును నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు



ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ బౌద్ధ సన్యాసులు, పండితులు, ప్రతినిధులు హాజరయ్యారు.

## జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పై కేబినెట్ సబ్ కమిటీ భేటీ

### సమావేశంలో పాల్గొన్న మంత్రులు పెద్దిరెడ్డి, ధర్మాన ప్రసాదరావు, బొత్స ముఖ్య సలహాదారు అజేయ్ కల్లాం

అమరావతి అమరావతి సచివాలయంలోని మూడో బ్లాక్ లో గురువారం జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం అమలుపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజేయ్ కల్లాంతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. సమగ్ర సర్వేపై ఇప్పటి వరకు అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రులు సమీక్షించారు. పథకం అమలుపై మంత్రుల కమిటీకి అధికారులు వివరాలను తెలియచేశారు. ఈ సందర్బంగా మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న భూహక్కు-భూరక్ష పథకంలో తొలి దశలో 2వేల గ్రామాల్లో మే 20వ తేదీలోగా సర్వే పూర్తి చేయాలన్న సీఎం వైయస్ జగన్ ఆదేశాల మేరకు అధికారులు పనిచేయాలని కోరారు. డ్రోన్ సర్వే, మ్యాపింగ్, గ్రౌండ్ ట్రూతింగ్, రికార్డులపై వివాదాలను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మొదటిదశలో భాగంగా 2వేల గ్రామాల్లో భూహక్కు పత్రాలను పంపిణీ చేసేందుకు చురుగ్గా ఏర్పాటు చేయాలని మంత్రులు ఆదేశించారు. ఇప్పటి వరకు 1,94,571 భూహక్కు పత్రాలను ఇప్పటి వరకు సిద్ధం చేశారని, ఈకెవైసి ద్వారా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారుష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతోందని, దానితో పాటు అర్బన్ ప్రాంతాల్లో కూడా సర్వేను చురుగ్గా నిర్వహించాలని మంత్రులు ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 యుఎల్బిల్లో 15 లక్షల ఎకరాలకు సర్వే చేయాల్సి ఉందని అన్నారు. సమావేశంలో సిసిఎల్ఎ జి.సాయిప్రసాద్, అటవీ దళాల అధిపతి వై.మధుసూధన్ రెడ్డి, పిఆర్‌డఆర్డీ కమిషనర్ సూర్యకుమారి, సర్వే అండ్ సెటిల్ మెంట్ కమిషనర్ సిద్దార్థ్ జైన్, ఎంఎయుడి కమిషనర్ కోటేశ్వరరావు, డిఎంజి విజి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీటి మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు

### కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్ష
### బయో మెడికల్ వేస్టేజీ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ఏర్పాటుకు ప్రోత్సాహం
### ప్రజల ఆరోగ్యంకు అత్యంత ప్రాధాన్యత
### అర్హతలను పరిశీలించి కొత్త ప్లాంట్ లకు అనుమతులు
### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




అమరావతి: రాష్ట్రంలో బయో మెడికల్ వేస్టేజీని అత్యంత కట్టుదిట్టమైన పద్దతుల్లో వేస్టేజీ ట్రీట్ మెంట్ ప్లాంట్ ల ద్వారా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, ఇంధన, శాస్త్ర-సాంకేతిక, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. సచివాలయంలోని మూడో బ్లాక్ లో గురువారం కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,68,255 బెడ్స్ తో 13,728 వైద్య సంస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. 2021 వార్షిక నివేదిక ప్రకారం ఏటా 7197 టన్నుల బయో వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. ఈ వ్యర్థాలను సురక్షిత విధానంలో నాశనం చేసేందుకు బయో మెడికల్ వేస్ట్ ట్రీట్ మెంట్ ప్లాంట్ లకు తరలిస్తున్నారని అన్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 12 బయో మెడికల్ వేస్టేజీ ప్లాంట్ లు పనిచేస్తున్నాయని తెలిపారు. వైద్య సంస్థల నుంచి వచ్చే బయో మెడికల్ వేస్టేజీని 48 గంటల్లో ట్రీట్ మెంట్ ప్లాంట్ లకు తరలించాల్సి ఉంటుందని తెలిపారు.బయో వేస్టేజీపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ జారీ చేసిన మార్గదర్శకాలను అధికారులు అమలు చేయాలని కోరారు. వైద్య సంస్థల సంఖ్య పెరగడం, అదనంగా బెడ్స్ ఏర్పాటు అవుతుండటం వల్ల రాష్ట్రంలో కొత్త బయో మెడికల్ వేస్టేజీ ప్లాంట్ లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకోసం దరఖాస్తు చేసుకున్న వారికి అన్ని అర్హతలు ఉంటే కొత్త ప్లాంట్ ల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, హానికరమైన వ్యర్థాలను సురక్షిత విధానాల్లో నాశనం చేసే విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ సమీర్ శర్మ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (పర్యావరణం) నీరబ్ కుమార్ ప్రసాద్, మెంబర్ సెక్రటరీ బి.శ్రీధర్, సీనియర్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ (బయోమెడికల్) కె.ఎ.ఎస్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం పథకాన్ని అటకెక్కించే కుట్ర

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సోము వీర్రాజు



విజయవాడ,ఏప్రిల్20 : రేషన్ బియ్యం బదులు నగదు ఇస్తామనడంలో ప్రభుత్వ కుట్ర కోణం ఉందని జగన్ ప్రభుత్వంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బియ్యం బదులు నగదు ఇస్తామనడం దారుణమన్నారు. ప్రజలను అవినీతిపరులుగా తయారు చేయడం తప్ప మరోటి కాదన్నారు. ఇది ఓరకంగా వారిని ప్రలోభ పరచడమేనని అన్నారు. ఇంటింటి రేషన్ పథకాన్ని అటకెక్కించేదుకే ఈ తంతు జరుగుతోందని ఆరోపించారు. ప్రజలపై బలవంతంగా ఒత్తిడి పెంచుతోందని విమర్శించారు. గాజువాక, అనకాపల్లి, నర్సాపురం, కాకినాడ నంద్యాల పట్టణంలో సర్వే నిర్వహిస్తే మెజార్టీ ప్రజలు బియ్యమే కావాలంటున్నారని అన్నారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో కూడా లబ్దిదారులు బియ్యం కోరుకుంటున్నారని అన్నారు. నరసాపురంలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెలుగు చూసిందన్నారు. పోర్టుల ద్వారా బియ్యాన్ని విదేశాలకు పంపించే కుట్రలో భాగం ఇదని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో దొడ్డిదోవన రేషన్ బియ్యాన్ని సన్నాలుగా మారుస్తున్నారని, వీటి వెనక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని సోము వీర్రాజు ఆరోపించారు.

## బెంజ్ మంత్రి కారుచౌకగా భూములు కొట్టేశారు: డాక్యుమెంట్లు బయటపెట్టిన లోకేశ

ఆలూరు: మంత్రి గుమ్మనూరు జయరామ్ 180 ఎకరాల ఇట్టినా కంపెనీ భూములను కాజేశారంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశపలు ఆధారాలను విడుదల చేశారు.దీనికి సంబంధించిన డాక్యుమెంట్లను ఆయన బయటపెట్టారు. కమర్షియల్ ల్యాండ్‌గా ఉన్న భూమిని వ్యవసాయ భూములుగా చూపిన మంత్రి.. తన కుటుంబం పేర రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు.రూ.45 కోట్ల విలువైన భూమిని రూ.2కోట్ల ప్రభుత్వ విలువ చూపించి కారుచౌకగా కొట్టేసిన ఘనుడు బెంజ్ మంత్రి అంటూ లోకేశ్ దుయ్యబట్టారు. వ్యవసాయంలో లాభం వచ్చిందన్న మంత్రి.. ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం ఎందుకు తీసుకున్నారని ఆయన నిలదీశారు. రైతులు ముందుకొస్తే ఇట్టినా భూములను రాసిస్తానన్న మంత్రి.. రిజిస్ట్రేషన్ తేదీ ప్రకటించాలని లోకేశ్ సవాల్ విసిరారు. ఆ భూములను తామే కొని రైతులకు పంచుతామని చెప్పారు."ల్యాండ్ సీలింగ్ యాక్ట్ నిబంధనలను మంత్రి, ఆయన కుటుంబసభ్యులు అతిక్రమించి భూములు కొనుగోలు చేశారు. ఐటీ బినామీ యాక్ట్ ప్రకారం బెంజ్ మంత్రి దొరికిపోయారు. కుటుంబ భూముల ద్వారా వచ్చిన ఆదాయంతో ఇటినా భూములను కొన్నానని చెబుతున్న మంత్రి.. ఎన్నికల అఫిడవిట్‌లో ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించలేదు? ప్రభుత్వ ధర ప్రకారం ఎవరైనా ముందుకు వస్తే ఆ భూములను రైతులకు వెనక్కి ఇచ్చేస్తామని చెప్పిన మంత్రి.. ఇప్పుడు ఎందుకు మాటమార్చారు?మంత్రికి భూములు అమ్మిన మంజునాథ్.. సేల్ డీడ్



ఎందుకు రద్దు చేసుకున్నారు? ఐటీ శాఖకు అడ్డంగా దొరికిపోయి నీతులు మాట్లాడటం బెంజ్ మంత్రికే చెల్లింది.

## 73వ ఏట అడుగిడిగిన బాబు

### పార్టీ నేతలు బాబుకు శుభాకాంక్షలు

అమరావతి,ఏప్రిల్20: టీడీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయిడు గురువారం 73వ ఏట అడుగిడారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు చెబుతున్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు 1950, ఏప్రిల్ 20న చిత్తూరు జిల్లాలో నారావారిపల్లెలో జన్మించారు. చిన్నప్పటి నుండి ప్రజాసేవ పట్ల ఆసక్తి ఉండటంతో రాజకీయాల్లోకి వచ్చారు. 25 ఏళ్లకే ఎమ్మెల్యేగా, 28 ఏళ్లకే మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు.. నవ్యాంధ్రప్రదేశ్ కు తొలి సీఎం అయ్యారు. కాంగ్రెస్ లో సాధారణ కార్యకర్తగా మొదలైన ఆయన ప్రయాణం టీడీపీ అధినేతగా, దేశ రాజకీయాలను ప్రభావితం చేసే నేతగా పేరు సంపాదించుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా, విభజన ఏపీలో ఐదేళ్లు సీఎంగా చంద్రబాబుల పనిచేశారు. ఇక ప్రతిపక్ష నేతగా కూడా అదే రికార్డును కూడా నెలకొల్పారు. దాదాపు పదిహేనేళ్లు ప్రతిపక్ష నేతగా కూడా ఉన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 21-04-2023

## జన ఘన భారత్...

### జీర్ణించుకోలేకపోతున్న డ్రాగన్

జనాభా పరంగా చైనాను వెనక్కి నెట్టి భారత్ మొదటి స్థానంలో నిలిచిందని ఐరాస విడుదల చేసిన గణాంకాలు సూచిస్తున్నాయి. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించింది. ఇప్పటి వరకు ఆ స్థానంలో నంబర్.1గా ఉన్న చైనాను ఇండియా అధిగమించింది. 142.86 కోట్ల జనాభాతో ముందు వరుసలో నిలిచింది. అయితే, జనాభా విషయంలో తొలి స్థానం కోల్పోవడాన్ని డ్రాగన్ దేశం జీర్ణించుకోలేకపోతోంది. అదేమంత పెద్ద విషయం కాదంటూ.. క్వాలిటీ కాదు.. క్వాంటిటీ చూడాలంటూ తన అక్కసు వెళ్లగక్కింది. ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక ప్రకారం.. భారత్ జనాభా 142.86 కోట్లుగా నమోదైంది. చైనా జనాభా 142.57 కోట్లుగా ఉంది. అంటే భారత్ కంటే చైనా జనాభా దాదాపు 29 లక్షలు తక్కువ. చైనాను భారత్ అధిగమించడంపై చైనా తరపున ఆ దేశ విదేశాంగ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్‌ను స్పందన కోరగా..“జన సంఖ్యలో క్వాంటిటీ (సంఖ్య) కాదు.. క్వాలిటీ (నాణ్యత) చూడాలి. జనాభా సంఖ్య ముఖ్యమే కానీ టాలెంట్ అంతకంటే ముఖ్యం. చైనా జనాభా 140 కోట్లు. అందులో 900 మిలియన్ (90 కోట్ల మంది) శ్రామికవర్గం ఉంది. వారిలో సగటున 10.5 ఏళ్ల పాటు విద్యనభ్యసించిన వారు ఉన్నారు'' అని వాంగ్ అన్నారు.ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం భారత దేశ జనాభాలో 0-14 ఏళ్ల వయసు కలిగిన వారి సంఖ్య 25 శాతం కాగా.. 10-19 ఏళ్ల వయసు కలిగిన వారి సంఖ్య 18 శాతంగా ఉంది. 10-24 ఏళ్ల వయసున్న వర్గం 26 శాతం మంది ఉన్నారు. 15-64 ఏళ్ల గ్రూప్‌లో ఉన్న వారు భారత్‌లో 68 శాతం మంది ఉన్నారు. 65 ఏళ్లకు పైబడిన వారి సంఖ్య 7 శాతంగా ఉంది. మరోవైపు ప్రపంచ అత్యధిక జనాభా జాబితాలో 34 కోట్ల మందితో అమెరికా మూడో స్థానంలో నిలిచింది.ఐక్యరాజ్యసమితి బుధవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, దాదాపు 3 మిలియన్ల మంది ఆధిక్యతతో ఈ ఏడాది మధ్య నాటికి ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా చైనాను అధిగమించేందుకు భారతదేశం సిద్ధంగా ఉంది. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి “స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్, 2023 ప్రకారం భారతదేశ జనాభా చైనా యొక్క 1.4257 బిలియన్ల నుండి 1428.6 మిలియన్లు లేదా 1.4286 బిలియన్లకు వెంటనే పెరుగుతుందని పేర్కొంది. 340 మిలియన్ల జనాభాతో అమెరికా మూడో స్థానంలో ఉందని కూడా నివేదిక పేర్కొంది. ఈ డేటాలో ఫిబ్రవరి 2023 వరకు అందుబాటులో ఉన్న సమాచారం ఉంటుంది. మునుపటి ఐరాస డేటాను ఉపయోగించి, జనాభా శాస్త్రవేత్తలు ఈ నెలలో చైనాను భారత్ అధిగమిస్తుందని అంచనా వేశారు. అయితే ఐరాస యొక్క తాజా నివేదికలో ఈ మార్పు ఎప్పుడు జరుగుతుందో ఖచ్చితంగా చెప్పలేదు.భారతదేశం మరియు చైనా నుండి వచ్చిన డేటాలో అనిశ్చితి కారణంగా తేదీని గుర్తించడం అసాధ్యం అని జనాభా విభాగం అధికారులు తెలిపారు. ముఖ్యంగా భారతదేశం యొక్క చివరి జనాభా గణన 2011లో నిర్వహించబడింది. కోవిడ్ మహమ్మారి కారణంగా 2021లో జరగాల్సిన తదుపరి జనాభా గణన కూడా ఆలస్యమైంది.భారతదేశం మరియు చైనాలు 8.045 బిలియన్ల ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు పంచుకుంటున్నాయి. అయితే ఈ రెండు ఆసియా దిగ్గజాల జనాభా వృద్ధి రేటు నెమ్మదిగా ఉంది. గత ఏడాది, ఆరు దశాబ్దాల్లో తొలిసారిగా చైనా జనాభా తగ్గిపోయింది. ఆ పతనాన్ని చారిత్రాత్మక మలుపుగా చూడాలి. ఎందుకంటే ఇది చైనా ఆర్థిక వ్యవస్థకు మరియు ప్రపంచానికి తీవ్ర పరిణామాలను కలిగిస్తుంది.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2011 నుండి భారతదేశ వార్షిక జనాభా పెరుగుదల సగటున 1.2%. గత 10 ఏళ్లలో ఇది 1.7%. జఔఈఖం భారతదేశ ప్రతినిధి ఆండ్రియా వోజ్నార్ మాట్లాడుతూ భారతదేశంలోని సర్వే ఫలితాలు ప్రజలలో జనాభా పెరుగుదలపై ఆందోళనలు విస్తృతంగా ఉన్నాయని సూచిస్తున్నాయి. 2011 తర్వాత ఇండియాలో జనాభాను లెక్కించలేదు. 2021లో జరగాల్సి జనగణన కరోనా వల్ల ఆలస్యమైంది. ఐక్యరాజ్యసమితి డేటా ప్రకారం, భారతదేశ జనాభాలో దాదాపు పావు వంతు మంది 14 ఏళ్లలోపు ఉన్నారు. జనాభాలో 68 శాతం మంది 15 నుంచి 64 ఏళ్ల మధ్య ఉన్నవారు కాగా, 7 శాతం మంది 65 ఏళ్లు పైబడిన వారు.వివిధ ఏజెన్సీల అంచనాల ప్రకారం భారతదేశ జనాభా, 3 దశాబ్దాల పాటు పెరుగుతూనే ఉంటుంది. 165 కోట్లకు చేరుకుంటుంది. అక్కడ్నుంచి తగ్గుముఖం పడుతుంది.ఇక ఈ ఏడాది చివరి నాటికి ప్రపంచ జనాభా 8.045 బిలియన్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొంది. యూరోప్, అమెరికాతో పాటు, జపాన్ లాంటి కొన్ని ఆసియా దేశాల్లో జనాభా తగ్గిపోతోంది.అదే సమయంలో, ఆండ్రియా వోజ్నార్ జనాభా గణాంకాల గురించి ప్రజలు ఆందోళన చెందవద్దని వ్యక్తిగత హక్కులు మరియు ప్రాధాన్యతలను సమర్థిస్తే, అది పురోగతి, అభివృద్ధికి చిహ్నంగా చూడవచ్చు.

## ఎడారిని తలపిస్తోన్న గోదావరి



రాజమండ్రి, ఏప్రిల్ 20, జీవనది అడుగంటింది. ధవళేశ్వరం బ్యారేజ్ దిగువన చుక్కనీరు లేక ఎడారిని తలపిస్తోంది. ధవళేశ్వరం దిగువన ఉన్న గౌతమి, వృద్ధ గౌతమి, వశిష్ట, వైనతేయ గోదావరి పాయల్లో ఎన్నడూ లేని విధంగా నీరు లేక గోదారమ్మ వెలవెలబోతోంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వ్యవసాయ రంగానికి ధవళేశ్వరం ద్వారానే సాగు నీరు అందుతుండగా ముఖ్యంగా గోదావరిలో నీటి నిల్వల స్థాయి పడిపోవడంతో నీటిఎద్దడి పరిస్థితి తలెత్తుతోంది. తూర్పు, పశ్చిమ మధ్య డెల్టా పరిధిలో రబీ కాలానికి ప్రతీ ఏటా 10.16 లక్షల ఎకరాల ఆయకట్టుకు 94 టీఎంసీల సాగు, తాగు నీరు అందిస్తున్నారు. డిసెంబర్ నుంచి ఏప్రిల్ 15 వరకు కాలువలు కట్టే వరకు ఈనీరు అందిస్తుండగా చాలా ప్రాంతాల్లో రబీ పంట చేతికందిన పరిస్థితి లేదు. ఆలస్యంగా నాట్లు వేయడం, ఇతరత్రా కారణాలతో శివారు ప్రాంత రైతులు అవస్థలు పడుతున్నారు.ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ దగ్గర స్టోర్ చేసేది 3 టీఎంసీలు మాత్రమే కాగా ప్రస్తుతం 1.91 టీఎంసీ నిల్వ ఉంది. ఇక్కడి అసవరాల కోసం సీలేరు నుంచి 3000 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా.. లోగడతో పోల్చుకుంటే సగం పడిపోయింది. సీలేరు జలాలు, సహజ ప్రవాహాలు తగ్గితే తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టాకు ఇంకా ఇవ్వాల్సిన జలాలు ప్రశ్నార్థకమే కాగా రబీ కాల వ్యవధి ఏప్రిల్ 15తో ముగిసిందని, ఇంకా సాగు, తాగునీటి అవసరాల కోసం పొడిగించడం జరిగిందని, మరో వారం రోజుల్లో కాలువలు కట్టే ప్రకటన కూడా వెలువడవచ్చని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ దిగువన కెనాల్స్ నుంచి సాగు, తాగు నీటి అవసరాలకు సరిపడా నీటిని విడుదల చేస్తున్నామని ధవళేశ్వరం జల వనరుల శాఖ ఈఈ కాశీ విశ్వేశ్వర రావు తెలిపారు. ఈస్ట్ డెల్టాకు 1400 క్యూసెక్కులు, సెంట్రల్ డెల్టాకు 450, వెస్ట్ డెల్టాకు 3000 క్యూసెక్కులు మొత్తం కలిపి 4850 క్యూసెక్కులు నీటిని రోజూ విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టాలో శివారు ప్రాంతాల్లో సాగు నీటి ఎద్దడి తీవ్రంగా ఎదుర్కొంటున్నారు అన్నదాతలు. రబీ పంట కోతలు ఇప్పుడే ప్రారంభం అయ్యాయి. ఆలస్యంగా నాట్లు వేసిన చాలా ప్రాంతాల్లో ఈనిక దశ నుంచి కోత దశకు చేరుకున్నాయి. అయితే ఈ సమయంలోనే సాగునీరు అత్యంత అవసరం కాగా చాలా కొన్ని ప్రాంతాల్లో సాగునీరు లేక పంటలు నాశనం అవుతున్నాయని రైతులు గొగ్గోలు పెడుతున్నారు. సాగునీరు వృథా పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ శివారు ప్రాంతాల్లోని కాలువల్లో అసలు ప్రవాహమే లేకపోతే ఇంకేం చేసేదని రైతులు పెదవి విరుస్తున్నారు. ఇటీవలే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అధికారుల తీరుకు నిరసనగా బీడువారిన చేలల్లో బైక్‌లు నడిపి తమ నిరసన తెలిపారు. కాకినాడ జిల్లా పరిధిలోకి వచ్చే తాళ్లరేవు ప్రాంతాల్లో సాగునీటి ఎద్దడి తీవ్రంగా కనిపిస్తోంది. అటు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు చాలా ప్రాంతాల్లో అడుగంటి బోరు నీటిని ఆశ్రయిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

## ఏపీకి మరింత పెరిగిన ఆర్థిక కష్టాలు




విజయవాడ, ఏప్రిల్ 20, నిధులు లేకపోవడం వల్ల విద్యా దీవెన పథకం బటన్ నొక్కడాన్ని వాయిదా వేశామని ఆంధ్రప్రదేశ్ సీఎస్ జవహర్ రెడ్డి చాలా స్పష్టంగా ప్రకటించారు. ఈ పథకం కోసం దాదాపుగా రూ. 700 కోట్లు కంటే ఎక్కువ అవసరం ఉంది. ఇవి కూడా ప్రభుత్వం వద్ద లేకపోవడం వల్ల పథకాన్ని వాయిదా వేశామని సీఎస్ ప్రకటించారు. నిజానికి ఈ ఆర్థిక సంవత్సరాన్ని ఏపీ ప్రభుత్వం అప్పుతోనే ప్రారంభించింది.ఏ రాష్ట్రానికీ కొత్త ఆర్థిక సంవత్సరంలో అప్పులకు కేంద్రం పర్మిషన్ ఇవ్వలేదు.కానీ ఏపీ ప్రభుత్వానికి రూ. మూడు వేల కోట్లు అప్పునకు పర్మిషన్ ఇచ్చింది. ఆ మొత్తం తొలి మంగళవారంలోనే తెచ్చుకున్న ప్రభుత్వం వీలైనంత వరకూ సామాజిక పెన్షన్లు, జీతాలు, రిటైరైన ఉద్యోగుల పెన్షన్లకు చెల్లించిది. కానీ ఇంకా కొంత పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరో వైపు అప్పుల పర్మిషన్ ఇంకా కేంద్రం ఇవ్వలేదు. దీంతో ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరానికి ఆ రాష్ట్ర జీఎస్డీపీని బట్టి.. ఎన్నిఅప్పులు తీసుకోవచ్చో ఖరారు చేస్తుంది. ఆ మేరకు ఆర్బీఐ వద్ద బాండ్లు వేలం వేసి అప్పులు తీసుకోవచ్చు. అయితే ఇటీవల కేంద్రం నిబంధనలు మార్చింది. అంతకు ముందు ఏడాదిలో పరిమితికి మించి అప్పులు చేసి ఉంటే... ఆ మొత్తాన్ని తగ్గించి తర్వాత ఏడాదిలో అనుమతి ఇస్తున్నారు. ఈ లెక్కలు స్పష్టంగా ఉండటం కోసం అనుమతులు ఆలస్యం అవుతున్నాయి. ఏపీ ప్రభుత్వం ఆర్బీఐ వద్ద తీసుకున్న అప్పులే కాకుండా కార్పొరేషన్ల పేరుతో బ్యాంకుల వద్ద నుండి ఇతర ఆర్థిక సంస్థల వద్ద నుండి కూడా రుణాలు సమీకరిస్తోంది. వీటిని బడ్జెట్ లో చూపించకపోవడం వివాదాస్పదం అవుతోంది. ఈ వివరాలు కావాలని కేంద్రం అడుగుతోంది. కానీ ఇవ్వడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ లెక్కలన్నీ స్పష్టంగా ఇస్తేనే ఈ ఏడాది అప్పుల పరిమితిని కేంద్రం నిర్ణయించే అవకాశం ఉంది. ఆ తర్వాతే ఆర్బీఐ నుంచి ఇప్పులు పుట్టే అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కంటే ముందే సంక్షేమ పథకాలకే ప్రాధాన్యం ఇస్తోంది. ఎన్నికష్టాలు ఎదురైనా సమయానికి బటన్ నొక్కుతున్నానని సీఎం జగన్ తరచూ చెబుతూంటారు. అయితే ఇటీవలి కాలంలో నిధుల కొరతతో సమయం దాటిపోంది. బటన్ నొక్కిన పథకాలకు కూడా నిధులు చాలా ఆలస్యంగా పడటమో..ఇంకా పడకపోవడమో జరుగుతోందన్న విమర్శలు వస్తున్నాయి. దాదాపుగా అన్ని జిల్లాల్లో పథకాలకు డబ్బులు అందలేదనే లబ్దిదారుల సంఖ్య లక్షల్లో ఉంటోందన్న వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో కొత్తగా మీట నొక్కాల్సిన పథకాలు వాయిదా పడుతున్నాయి. అదే సమయంలో వివిధ పనుల కోసం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటినీ తొక్కి పెట్టడం వల్ల కొండలా పేరుకుపోయాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. వీటిని కొద్ది కొద్దిగా క్లియర్ చేయడానికి కూడా ప్రభుత్వానికి వెసులుబాటు లేకుండా పోయింది. ఈ ఆర్థిక సమస్యలను ఏపీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. అయితే అభివృద్ధి పనుల మీద పెట్టే ఖర్చులు తగ్గిపోవడం.. ఏపీలో వ్యాపార వ్యవహారాలు.. తగ్గిపోవడంతో ఆదాయం పెద్దగా పెరగడం లేదు. మద్యం మీదవచ్చే ఆదాయం దాదాపుగా రూ. ఇరవై వేల కోట్లకు చేరుకున్నా.. నాలుగేళ్ల కిందట ఉన్న ఆదాయం అంతే ఉంది. కానీ ఖర్చులు మాత్రం ఊహించనంతగా పెరిగాయి. ఈ పరిస్థితుల్ని అధిగమించడానికి కేంద్రం సాయం కోసం ఏపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో ఇబ్బందులు ఉన్నా.. కనీసం అప్పులైనా ఇప్పించాలని కోరుతున్నారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు అదనపు అప్పుల కోసం అనుమతి తెచ్చుకుంటూనే ఉన్నారు. అయితే ఇందు కోసం పదే పదే ఢిల్లీ యాత్రలు చేయాల్సి వస్తోంది. మొదట్లో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెళ్లేవారు.. తర్వాత సీఎం వెళ్లారు.. ఇప్పుడు ఏపీసీఎస్ ఆ బాధ్యత తీసుకుంటున్నారు.

## కేజీపీఎల్ రైల్వే లైనుకు మోక్షం

కాకినాడ, ఏప్రిల్ 20,దాదాపు పదేళ్లపాటు పడకేసిన కాకినాడ ఎస్ఈజడ్‌లో పరిశ్రమలకు మౌలిక సదుపాయాల కల్పన పనులు ఇప్పుడు ఊపందుకున్నాయి. కాకినాడ తీరంలో తొండంగి వద్ద నిర్మాణంలో ఉన్న కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ (కేజీపీఎల్)ను మెయిన్ రైల్వేలైన్‌తో అనుసందానించే ప్రక్రియ ఎట్టకేలకు పట్టాలెక్కుతోంది. ఇందుకోసం కేజీపీఎల్ నుంచి అన్నవరం వరకు 15 కిలోమీటర్లు మేర ప్రత్యేక రైల్వేలైన్ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారు.ఇటీవలే దక్షిణ మధ్య రైల్వే కూడా ఇందుకు పచ్చజెండా ఊపింది. ప్రత్యేక రైల్వేలైన్‌తో పాటు దశాబ్దాల కాలంగా సత్యదేవుని భక్తుల కలగా మిగిలిన అన్నవరం రైల్వేస్టేషన్ ఆధునీకరణను కూడా చేపడుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.300 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తం రైల్వే పనులను కేజీపీఎల్ సొంతంగా చేపడుతోంది.నిజానికి.. చంద్రబాబు హయాంలో మౌలిక సదుపాయాల కల్పనను అటకెక్కించేశారు. కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్ జగన్ ఆలోచనలకు అనుగుణంగా కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలిలో బహుళ జాతి కంపెనీలు, ఎగుమ్ముుతి, దిగుమతి ఆధురిత పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఇలా వస్తున్న పరిశ్రమలకు మౌలిక సదుుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో పద్ధతిలో అన్ని అనుమతులు ఇస్తోంది.మరోవైపు.. కేజీపీఎల్‌కు ప్రత్యేక రైల్వేలైన్ కోసం 90 ఎకరాల భూసేకరణకు రైతులతో చుర్చులు జరుపుతోంది. ఇందులో భాగంగా.. విజయవాడ?విశాఖపుట్నం మధ్య అన్నవరం రైల్వేస్టేషన్ నుండి కేజీపీఎల్ వరకు 15 కిలోమీటర్ల మేర సరుకు రవాణా కోసం ప్రత్యేక రైల్వేట్రాక్ నిర్మించనున్నారు. ఇక ప్రాజెక్టులో భాగంగా అన్నవరం రైల్వేస్టేషన్, ప్లాట్‌ఫారమ్‌లతో పాటు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిగ్నలింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటుచేయనున్నారు.ఇందుకు దక్షిణ మధ్య రైల్వే నుంచి ఇప్పటికే అన్ని రకాల ఉునుమతులు వచ్చాుయి. వచ్చేనెలలో పనులు మొదలు కాునున్నాయి. ఈ రైల్వే ప్రాజెక్టు నిర్మాణంతో కాకినాడ గేట్‌వే పోర్టుకు ప్రతిరోజు 16వేల టన్నుల సామర్థ్యం కలిగిన బొగ్గు, ఎరువులతో పాటు కంటైనర్‌లలో ఆయిుల్, ఎల్ఎన్జీ రవాణా కానుంది. తొలిదశలో నాలుుగు గూడ్స్ రైళ్లను నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు.ఈ రైల్వేలైన్ కేఎస్ఈజెడ్‌లో ఏర్పాటవుతున్న కేజీపీఎల్, బల్?కడ్రగ్ పార్కు, అరబిందో పెన్సిలిన్ జీ, దివీస్ తదితర పరిశ్రమలకు ఎంతో ఉపయోగపడుతుంది. వీటిపై కేఎస్ఈజెడ్ ప్రాజెక్టు హెడ్ గరుడ సీతారామయ్య స్పందిసూ్త.. రైల్వేస్టేషన్, రైల్వేట్రాక్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. దక్షిణ మధ్య రైల్వే నుంచి అనుమతులు కూడా లభించాయన్నారు.

### రోజుకో మలుపు తిరుగుతున్న వివేకా దర్యాప్తు

కడప, ఏప్రిల్ 20, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తు తెలుగు డైలీ సీరియల్ ను తలపిస్తుంది. రోజుకో మలుపు తిరుగుతుంది. ఎంపీ అవినాశ్ రెడ్డి కి బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ వాదనలు వినిపిస్తుంటే ఈ నెల 25వరకు అరెస్ట్ చేయకూడదని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సురేందర్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అయితే అవినాశ్ రెడ్డి ప్రతీరోజు సీబీఐ ఎదుట హాజరు కావాల్సి ఉంటుందని జస్టిస్ సురేందర్ ఆదేశాలు జారీ చేశారు. 25న బెయిల్ పిటిషన్ పై తుది తీర్పు ఇవ్వనున్నట్లు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. అప్పటివరకు సీబీఐ అవినాశ్ రెడ్డికి లిఖిత పూర్వక ప్రశ్నలు అందజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన సమాధానాలు ఆడియో, వీడియో రికార్డులు చేసుకో వచ్చని తెలంగాణ హైకోర్టు సూచించింది. అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయకుండా దర్యాప్తు ముగించాలని అవినాశ్ రెడ్డి లాయర్ తన వాదనలను వినిపించారు. అయితే ఈ కేసు దర్యాప్తు ఎలా చేయాలో చెప్పడానికి అవినాశ్ రెడ్డి ఎవరు అని సీబీఐ ప్రశ్నిస్తోంది. ఏ 1 గంగిరెడ్డి, ఏ2 సునీల్ యాదవ్, ఏ 4 దస్తగిరిలను విచారించాల్సి ఉందని అవినాశ్ రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ వాదిస్తుంది. విట్నెస్లను అవినాశ్ రెడ్డి ప్రభావితం చేస్తాడని సీబీఐ అనుమానిస్తుంది. హత్య జరిగిన సమయంలో నిందితులు ఎక్కడెక్కడ ఉన్నారో గూగుల్ టేకౌట్ గుర్తించింది. ఫోరెన్సిక్ సైతం నిర్దారణ చేసిందని సిబీఐ పేర్కొంది. హత్య కేసులో అసలు ఉద్దేశ్యాలు తెలియాల్సి ఉంది. రాజకీయ కారణాలు, వ్యాపార లాలాదేవీలు, అక్రమ సంబంధాలు తదితర కోణాల్లో సీబీ ఐ లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది.


## చిన్ని వర్సెస్ నాని





విజయవాడ, ఏప్రిల్ 20, విజయవాడ లోక్‌సభ టీడీపీ టికెట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు కేశినేని చిన్ని. చంద్రబాబు ఎవరికి టికెట్ ఇస్తే వాళ్లే ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని.. ఈ విషయంలో నాని, చిన్ని అనే తేడా లేదని.. ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిచి తీరుతామని ఆయన చెప్పారు. చంద్రబాబు ఏం చెబితే అది తూచా తప్పకుండా పాటించే సైనికులమని తెలిపారు కేశినేని చిన్ని. బెజవాడలో కేశినేని బ్రదర్స్ మధ్య టీడీపీలో వార్ పీక్స్‌లో ఉన్న సమయంలో చిన్ని చేసిన ఈ వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ‘చంద్రబాబు చెప్పినవాళ్లే విజయవాడ ఎంపీగా పోటీ చేస్తారు. నాకు టికెట్ ఇస్తే నేను.. కేశినేని నానికి టికెట్ ఇస్తే ఆయన పోటీ చేస్తారు. అదృష్టాన్ని వదులుకునే పరిస్థితుల్లో ఎవరూ లేం. ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిచి తీరుతాం. చంద్రబాబు ఏం చెబితే అది తూచా పాటించే సైనికులం మాత్రమే’ అని చిన్ని చెప్పుకొచ్చారు. కాగా విజయవాడ పార్లమెంటు పరిధిలో ఎంపీ కేశినేని నాని? ఆయన తమ్ముడు కేశినేని శివనాథ్ అలియాస్ చిన్ని మధ్య గత కొన్ని రోజులుగా విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. లోక్‌సభ టికెట్‌కు సంబంధించి సోదరుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. కొన్ని సందర్భాల్లో టీడీపీ అధిష్టానానికి, కేశినేని నానికి మధ్య దూరం పెరిగిందనే వార్తలు కూడా వచ్చాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా జిల్లాలో టికెట్ల విషయంలో టీడీపీ అధిష్టానం టికెట్ల విషయంలో ఏ విధంగా వ్యవహరిస్తుందనేది కూడా చర్చనీయాంశంగా మారింది.కాగా కొంతకాలం వరకూ కేశినేని నానికి అనుకూలంగా ఉన్న తిరువూరు టీడీపీ ఇంచార్జి దేవదత్ ను కూడా ఎంపీకి దూరం చేసారని చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతుంది. తాజాగా తిరువూరు ఇంచార్జ్ దేవదత్ వేసిన డోర్ పోస్టర్లలో ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్ తో పాటు స్థానిక ఎంపీ కేశినేని నాని ప్లేస్ లో చిన్ని ఫోటో ముద్రించడంతో వివాదాలకు మరింత ఆజ్యం పోసినట్లైంది. ఎంపీ స్థానంలో ఆయన తమ్ముడు ఫోటో ఉండటంపై నాని అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా రెండు రోజులకొకసారి ఏదో ఒక వ్యవహారంతో కేశినేని బ్రదర్స్ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు.

## మళ్లీ కరోనా టెన్షన్...



ఏలూరు, ఏప్రిల్ 20, మళ్లీ కరోనా టెన్షన్ మొదలైంది..ఇప్పటికే ఢిల్లీ సహా కేరళ , మహారాష్ట్ర లను టెన్షన్ పెడుతున్న వైరస్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా కలకలం రేపుతోంది. ప్రస్తుతం ఏపీ వ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరిస్తోంది కరోనా మహమ్మారి..అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొత్తగా మరో ఏడు కేసులు నమోదు కావడంతో..జిల్లావ్యాప్తంగా పాజిటివ్ వచ్చిన వారి సంఖ్య 54కి చేరడం ఆందోళన కలిగిస్తోంది..జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కోవిడ్ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ప్రతికూల వాతావరణమే రోజు రోజుకు పెరుగుతున్న కేసులకు కారణం అని చెప్పారు. దీంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. జిల్లావ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహిస్తోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా అలర్ట్ అయ్యి 20 లక్షల బూస్టర్ డోస్‌లు కావాలని కేంద్రానికి లేఖ రాసింది.తెలంగాణలో మళ్లీ కరోనా భయం స్టార్ట్ అయ్యింది. రోజు రోజుకు పాజిటివ్ కేసులు పెరిగిపోతున్నాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో కరోనా కలకలం రేపింది. పాఠశాలలో మొత్తం 9మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. అయితే.. ఇలాంటి నేపథ్యంలో.. తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా నుంచి బూస్టర్ డోస్ ఇవ్వనున్నట్టు అధికారులు ప్రకటించారు. ఇందు కోసం 5 లక్షల డోసులను సిద్ధం చేసినట్టు వివరించారు.పెరుగుతున్న కేసుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మాస్కులు పెట్టుకోవాలి, చేతులు శానిటైజ్ చేసుకోవాలని సూచిస్తున్నారు. భయపడాల్సిన పనిలేదు కానీ.. జాగ్రత్తలు మాత్రం తీసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యంగా బడుల్లో భయం నెలకుంది. అక్కడక్కడా పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. ఫైనల్ ఎగ్జామ్స్ జరుగుతున్న సమయంలో విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రజంట్ కరోనా టెన్షన్ పెడుతుంది. లక్షణాలు ఉంటే వారిని స్కూళ్లకు పంపవద్దని తల్లిదండ్రులకు.. వైద్య, విద్యా శాఖల అధికారులు సూచిస్తున్నారు.

### పొలంలోకి దూసుకుపోయిన బస్సు..ప్రయాణికులకు గాయాలు

కడప కడపజిల్లా దువ్వూరు మండలం గుడిపాడు వద్ద కడప కర్నూల్ జాతీయ రహదారిపై జగన్ ప్రవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి పొలంలోకి దూసుకుపోయింది. ఘటనలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఒకరికి కాలు విరిగింది. దాదాపు 15 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. హైదరాబాదు నుండి తిరుపతికి వెళుతుండగా మార్గమధ్యంలో ఘటన జరిగింది.బస్సు డోర్లు ఓపెన్ కాకపోవడంతో ప్రయాణికులు బస్సు లోనే ఉండిపోవాల్సి వచ్చింది. గుడిపాడు గ్రామ ప్రజలు సంఘటన స్థలానికి చేరుకుని బస్సులోని ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసారు. గాయాలపాలైన వారిని స్థానిక108 లో పొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# జాతీయ రహదారి భూ సేకరణ ను వ్యతిరేకిస్తూ పేద రైతులు వంటావార్పు



----నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 20 విభారె న్యూస్ :-నంద్యాల నుండి జమ్మలమడుగు జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణ నిమిత్తం కానాల, రైతు నగరం గ్రామాల్లో పేద రైతుల భూములను తీసుకోడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు గ్రామాల రైతులు తమ భూముల్లో వేసుకొని, అక్కడే వంట వండుకొని దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా పేద రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం వారు ధనవంతులు, అధికార పార్టీ నాయకులు, రియల్ఎస్టేట్ వ్యాపారస్తుల ఆస్తులు కాపాడడం కోసం, వారి భూములకు విలువ పెరిగేందుకు కోసం జాతీయ రహదారి భూసేకరణ కు మొదట్లో ప్రతిపాదించిన ప్లాను మార్చి నిరుపేదలమైన మా భూముల్లో రహదారి వచ్చే విధంగా గెజిట్ రూపొందించారని, ఈ గజిట్ వల్ల మా జీవనోపాధి మరియు ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతుందని మా అభ్యంతరాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఏమాత్రం లెక్కచేయకుండా మా పొలాల్లో సర్వే చేసి మార్కింగ్ వేస్తున్నారని ఇది చాలా అన్యాయం అని తమ ఆవేదనను వెల్లుబుచ్చారు. సిపిఎం పార్టీ, రైతు సంఘం, సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు రైతులకు మద్దతుగా మాట్లాడుతూ ప్రత్యామ్నాయ భూముల్లో జాతీయ రహదారి వేయడానికి అవకాశం ఉన్నా , రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరపకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా , పేద రైతుల భూముల్లో సర్వే చేయడాని తాము వ్యతిరేకిస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల పట్ల ఏ మాత్రం ప్రేమ, అభిమానం, చిత్తశుద్ధి ఉంటే వెంటనే కానాల, రైతు నగరం గ్రామాల్లో గ్రామ సభలు జరిపి, రైతుల అభిప్రాయాలను తెలుసుకొని, పేద రైతులకు తక్కువ నష్టం కలిగే విధంగా ప్రత్యామ్నాయ భూముల్లో రహదారిని నిర్మించి పేద రైతులకు న్యాయం చేయాలని కోరారు. అట్లా జరగని పక్షంలో రైతుల అందరితో కలిసి సర్వే పనులను అడ్డుకుంటామని, సమస్య పరిష్కారం అయ్యేవరకు ఆ భూముల్లోనే దీక్షలో చేస్తామని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే గారు, ఎంపీ గారు జోక్యం చేసుకొని పేద రైతులకు న్యాయం జరిగేలా చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి, రమేష్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి, రామచంద్రుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ, నాగరాజు , జిల్లా సహకార దర్శి బాల వెంకట్ , టౌన్ కార్యదర్శి లక్ష్మణ్, సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు లక్ష్మణ్, శివ , ఎస్ఎఫ్ఐ నాయకులు నిరంజన్, కిరణ్ గార్లతోపాటు కానాల, రైతు నగరం గ్రామ రైతులు శంకరరావు, మనోహర్, టి వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, రామ చిన్నమ్మ,, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయండి

డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 20.. విబారె.న్యూస్ జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, ముగ్గురు ప్రధానుల వారసుడు శ్రీ రాహుల్ గాంధీ పై మోడీ (ఃఏఖ) ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలలో భాగంగా తప్పుడు పరువు నష్టం కేసు బనాయించి పార్లమెంట్ లో అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ×గౌ" శ్రీ గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో×24:వ తేదీ విజయవాడ జింఖానా గ్రౌండ్లో జై భారత్ సత్యాగ్రహ సభజరుగుననీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సభలో జాతీయ స్థాయి మరియు రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నాయకులు హాజరవుచున్నారనీ కనుక ఈ కార్యక్రమమునకు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నియోజకవర్గాల ఇన్చార్జీలు, డిసిసి కార్యవర్గ సభ్యులు కర్నూల్ సిటీ కాంగ్రెస్, పార్టీ అనుబంధ సంస్థలైన మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్, సేవాదళ్, కిసాన్ సెల్, డాక్టర్ సెల్, సేవాదళ్, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సమన్వయకర్తలు కర్నూలు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయవలసిందిగా సుధాకర్ బాబు తెలియజేశారు.

## మే ఒకటో తేదీ నుంచి జగనన్న కు చెబుతాము



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 20 విభారె న్యూస్ :- . ప్రభుత్వము జగనన్నకు చెబుతామనే కార్యక్రమాన్ని మే ఒకటవ తేదీ నుంచి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు . మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ అన్నారు . రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్ నందు ఈ కార్యక్రమం గురించి చర్చించడం జరిగిందని ఇందులో ముఖ్యంగా స్పందనకు సంబంధించిన అర్జీలు మూడు డిపార్ట్మెంట్ల నుంచి ఎక్కువగా వస్తున్నాయని అవి 1. రెవెన్యూ 2. పంచాయతీరాజ్ 3. మున్సిపల్ డిపార్ట్మెంట్ అని అన్నారు. మున్సిపాలిటీ యందు ఎక్కువగా వచ్చేటువంటి సమస్యలు టౌన్ ప్లానింగ్ సంబంధించి అక్రమ కట్టడాలు, శానిటేషన్ విభాగం సంబంధించి పారిశుద్య పనులు , త్రాగునీటి సమస్యల గురించి ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. జగనన్న చెబుదాం స్పందన కు సంబంధించి జిల్లా స్థాయి డివిజన్ స్థాయి మండల స్థాయి మున్సిపాలిటీ స్థాయి కమిటీలు ఇదివరకే ఏర్పాటు చేయడం జరిగిందని .సచివాలయ కేంద్రముగా కమిటీలు ఏర్పాటు చేయడము జరుగుతుందని తెలిపారు . సచివాలయ పరిధిలో స్పందన కమిటీలు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని .ప్రతిరోజు ఉదయం 8 నుంచి 9:30 మధ్యలో స్పందన సమస్యలపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశాలు టెలికాన్ఫరెన్స్ మొదలైనవి నిర్వహించడం. ఆయా పరిధిలోని ప్రజల నుంచి వచ్చేటువంటి స్పందన సమస్యలను పరిష్కారం తెలియజేస్తే జిల్లా స్థాయి మరియు మండల స్థాయిలో స్పందనకు వచ్చు అర్జీల శాతం తగ్గుతుందని సచివాలయ పరిధిలోని టీం సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సచివాలయ పరిధిలో ప్రతిరోజూ మధ్యాహ్నం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు తప్పనిసరిగా స్పందన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుండి వచ్చేటువంటి అర్జీలను స్వీకరించి ఆ సమస్యలకు పరిష్కారాన్ని తెలియజేయాలని కోరారు .ప్రజలు జగనన్నకు చెబుతాం లో భాగంగా 1902 కు ఫోన్ చేసి తమ యొక్క సమస్యలను డైరెక్ట్ గా ప్రభుత్వానికి తెలియ చేయవచ్చును. ఇందులో ముఖ్యమంత్రి గారు కూడా ప్రత్యక్షంగా ప్రజలకు సమస్యలను వింటారని అన్నారు. కావున సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడం మంచిదని ఆయన అన్నారు. లేని పక్షంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటాదని హెచ్చరించారు. .

## రైతు భరోసా కేంద్రాల్లో పసుపు మొక్క జొన్న కొనుగోలు---నాగరాజు మార్క్ ఫెడ్ ఆదికారి

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 20 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా యందు రైతు భరోసా కేంద్రాల్లో పసుపు మొక్క జొన్న కొనుగోలు చేస్తున్నట్లు మార్క్ ఫెడ్ అధికారి నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రాపు బుక్కింగ్ చేసుకున్న రైతులు నేటి నుంచి ఆర్బికేలో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు సంబంధించిన పసుపు. మొక్క జొన్నలను కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం పసుపు క్వింటాకు 6850. మొక్క జొన్న కు 1962 ధర నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలో కొనుగోలు ప్రారంభిస్తామని చెప్పారు



## ఎంపీ ల్యాడ్స్ పనులు మే15 తేదీలోగా పూర్తి చేయండి

--- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, మా ప్రతినిధి ఏప్రిల్ -20:- విభారె న్యూస్ :-జిల్లాలో ఎంపీ ల్యాడ్స్ కింద పనులు మంజూరై ప్రగతిలో ఉన్న పనులను వచ్చేనెల 15 తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ఎంపీ ల్యాడ్స్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఎంపీ ల్యాడ్స్ కింద 2019-20 నుండి 2022-23 వరకు రహదారులు, ప్రహరీ గోడలు, త్రాగునీటి సరఫరా తదితర పనులు మంజూరై ప్రగతిలో ఉన్న పనులను మే నెల 15 తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దాదాపు 12 కోట్ల రూపాయలతో చేపట్టిన 110 పనుల్లో ఇప్పటివరకు 52 పనులు పూర్తి అయ్యాయన్నారు. వివిధ నిర్మాణ దశల్లో 25 పనుల ప్రగతిపై సంబంధిత అధికారుల నుండి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రగతిలో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి వచ్చే నెల 15 తేదీలోగా కంప్లీట్ చేయాలని కలెక్టర్ సంబందింత అధికారులను ఆదేశించారు. ఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి గోపాలకృష్ణ, రాజ్ పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్ , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం లక్ష్యంగా జగన్ పాలన

గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్ల

కోనసీమ,ఏప్రిల్20(: ప్రజాసంక్షేమ పాలనే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తూ పేదల హృదయాల్లో ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి కొనియాడారు. ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకం అందజేయడంలో జగనన్న విజయవంతమయ్యారన్నారు. అలమూరు మండల కేంద్రంలోని ఏకలవ్య కోలనీ, ఎర్ర కోలనీలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచ్ ఎన్. లావణ్య కుమార్ రాజా , గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షుడు రావాడ సతిబాబుల ఆధ్వర్యంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన నిర్వహించారు. రాష్ట్రంలో జగనన్న కాలనీల నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్ పప్రధమంగా ఎర్ర కోలనీ నుండే వర్చువల్ విధానంలో భూమి పూజ చేశారని, అందుకే అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అత్యాధునిక అంగులతో ఈ కాలనీ మోడల్ కాలనీగా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. అలాగే ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి మూడున్నర ఏళ్లలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఏ గ్రామానికి వెళ్లిన వైఎస్ఆర్సీపి నాయకులకు మంచి ఆత్మీయ స్వాగతం లభిస్తుందన్నారు. అలాగే గ్రామస్తులు తెలిపిన సమస్యలను అధికారులతో నమోదు చేయించి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్ల మాట్లాడుతూ దేశంలో ఎక్కడ అమలుకానీ సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుందని వివరించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం కృషితోనే తాము గ్రామాల్లో జనం ముందుకు రాగలుగుతున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రతి కుటుంబానికి, ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుంటే వార్వలేక ప్రతిపక్షాలు లేనిపోని మాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. అనంతరం ఎర్ర కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, కాలనికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకుగాను మంచినీటి బోరును, రూ. 47.32 లక్షలతో నిర్మించే రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవాని, తోరాటి రాంబాబు, నెక్కంటి వెంకటరాయుడు (బుజ్జి), నాంద్ర నాగమోహనరెడ్డి, చల్లా నానాజీ, దొండపాటి చంటి, మోటూరి సురేష్, జాంపోలు మాణిక్యం, ఎంపీడీవో జాన్ లింకన్, తాహసిల్దార్ ఐపి శెట్టి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పోసమ్మ, కార్యదర్శి సంజీవరెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన.---. నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 20 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా పర్యటనలో ఎ.కోడూరు నందు బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణలో భాగంగా నంద్యాల జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ గారికి నంద్యాల పట్టణంలో బొమ్మలసత్రం వద్ద గల అతిదిగృహం నందు నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి టి.నిశాంతి , నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ,ఆర్ డీఓ . ఏ శ్రీనివాసులు, డిఎస్పి మహేశ్వర్ రెడ్డి , జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి ,నంద్యాల మండల ఎమ్మార్వో బాయ కాటి శ్రీనివాసులు, పుష్పగుచ్ఛం తో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యాక్రమంలో ,నంద్యాల మూడో పట్టణ సీఐ నరసింహులు, ఎస్సీ ఎస్టీ మానిటర్ సభ్యులు బాయకాటి ప్రహ్లాద్, సోమవరపు మహేశ్వరమ్మ, గిరిజన ప్రజా సమైక్య రాష్ట్రఅధ్యక్షుడు రాజునాయక్,శీను ,నాగేంద్ర, మాల మహానాడు దత్తు, సామెల్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

.----..అడిషనల్ ఎస్పీ ఆర్ .రమణ .



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 20 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి గారి ఆదేశాలమేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్ .రమణ నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల నంద్యాల జిల్లా పోలీసు అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ డి పి ఓ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి ఆఫీసుకు సంబందించిన రికార్డులు సరిగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకొని జిల్లా పోలీసు అడ్మినిస్ట్రేషన్ నందు గల ఒకొక్క విభాగం వాటికి సంబందించిన రికార్డులను పరిశీలించారు.?ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీగారు ఆఫీసు సిబ్బంది ఏ టైం కు వస్తున్నారు అని వారి అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ? ఇన్ వర్డ్,అవుట్ వర్డ్ రిజిస్టర్స్ ను తనిఖీ చేశారు తపాలకు సంబందించిన రికార్డులు సరిగా ఉంచుకోవాలని ఆదేశించారు.? అనంతరం పోలీస్ సిబ్బంది యొక్క మెడికల్ బిల్లులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి పెండింగ్ బిల్లులను త్వరగా క్లియర్ చేసి సిబ్బందికి టైం కు అందించాలని ,ఆఫీసు నందు పెండింగ్ ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు.? పోలీసు సీనియారిటీకి సంబందిచిన రికార్డులను మరియు వారి ప్రమోషన్ కు సంబందించిన రికార్డులను ఎలాంటి అవకతవకకు తావులేకుండా జాగ్రతగా ప్రభుత్వ నిబందనల ప్రకారం ప్రమోషన్ వచ్చేలా రికార్డులు ఉంచుకోవాలని ఆదేశించారు.?సిబ్బందికి సంబందించిన సెలవుల రిజిస్టర్ ను తనిఖీ చేసి వాటికి సంబండిచిన రికార్డులు సరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి ఖీ. రమణ గారితో పాటు జిల్లా పోలీసు అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నిజాముద్దీన్ , వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల్లో ఇతరులను చేర్చితే రాజకీయ, సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీలు చితికిపోవడం ఖాయం

--- జీపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 20 విభారె న్యూస్ :-వెనుకబడిన వర్గాలను ఆదుకునేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ దిక్షుచిలా ఉంటే ఓట్ల కోసం ఆయన చూపించిన మార్గాన్ని తుంగలో తొక్కి రాజకీయ నాయకులు వాళ్ల స్వార్థం కోసం అణగారిన వర్గాల బతుకులతో ఆడుకోవడం సరికాదని జీపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ అన్నారు. గురువారం నంద్యాల జిల్లాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ను గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, విక్రమ్ నాయక్ జిపిఎస్ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సీ ఎస్టీల సమస్యలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రం అందజేశారు.

## అనుమానం పెనుభూతం

భార్యను కిరాతకంగా హతమార్చిన భర్త

నంద్యాల నంద్యాల జిల్లా యనకండ్ల లో దారుణం జరిగింది. అనుమానం తో భార్యను విచక్షణ రహితంగా గొడ్డలితో తలపై నరికి భర్త నాగ ప్రసాద్ హతమార్చాడు. కుటుంబ కలహాల కారణంగా అప్పుడప్పుడు భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామంలో దారుణం చోటుచేసుకుంది నాగప్రసాద్ మాదవికి దంపతులకు కుమారుడు కుమార్తె సంతానం ఆరు సంవత్సరాల క్రితం నంద్యాల జిల్లా అవుకు మండలం రామాపురం గ్రామానికి ఇచ్చి వివాహం చేశారు నాగప్రసాద్ తరచుగా జులాయిగా తిరుగుతూ బానిస అలవాట్లకు పడ్డాడు. రెండు సంవత్సరాల క్రితం అత్త గారు ఊరు బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి వచ్చిన నాగ ప్రసాద్ రాత్రి యధావిధిగా గొడవపడి విచక్షణ రహితంగా బార్య మాదవిని గొడ్డలితో తలపై నరికి హత్య చేసాడు. మృతదేహానికి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. నిందితుడు నాగప్రసాద్ పరారీలో వున్నాడు. బనగానపల్లె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ రోజు రోజుకి పెరుగుతున్న ఎండల తీవ్రత నుండి బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటైన చలివేంద్రాన్ని సద్వినియోగపరచుకోవాలని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ ఫణీంద్ర పేర్కొన్నారు. రమణయ్యపేట రాయుడుపాలెం జంక్షన్ లో శ్రీ విశ్వ కాంతి పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో ఏర్పాటైన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రోజురోజుకీ ఎండల తీవ్రత పెరుగుతున్నందున దాతలు ముందుకు వచ్చి మరిన్ని చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190